# Official Spokesperson's response to media queries regarding the vandalization of the Statue of Maharaja Ranjit Singh in Lahore

August 17, 2021

# లాహోర్‌లో మహారాజా రంజిత్ సింగ్ విగ్రహాన్ని ధ్వంసం చేయడానికి సంబంధించి మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

ఆగస్ట్ 17, 2021

**లాహోర్‌లో మహారాజా రంజిత్ సింగ్ విగ్రహాన్ని ధ్వంసం చేయడానికి సంబంధించి మీడియా ప్రశ్నలకు స్పందనగా, అధికార ప్రతినిధి శ్రీ అరిందమ్ బాగ్చి ఈ విధంగా పేర్కొన్నారు:**

"లాహోర్‌లో నేడు మహారాజా రంజిత్ సింగ్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం గురించి మీడియాలో వచ్చిన ఆందోళనకరమైన వార్తలు మా దృష్టికి వచ్చాయి. 2019లో విగ్రహాన్ని ఆవిష్కరించినప్పటి నుంచి, దాన్ని ధ్వంసం చేయడం ఇది మూడో సంఘటన.

పాకిస్థాన్‌లోని మైనారిటీ వర్గాల సాంస్కృతిక వారసత్వంపై జరుగుతున్న ఇటువంటి దాడులు అనేవి పాకిస్థాన్ సమాజంలో పెరిగిపోతున్న అసహనం అలాగే మైనారిటీ వర్గాల పట్ల గౌరవం లేకపోవడాన్ని చాటి చెబుతోంది.

మైనారిటీలకు సంబంధించి ప్రార్థనా ప్రదేశాలు, వారి సాంస్కృతిక వారసత్వం, అదేవిధంగా వారి ప్రైవేటు ఆస్తులపై దాడులతో సహా వారిపై జరుగుతున్న హింసాత్మక సంఘటనలు ఆందోళనకరమైన స్థాయిలో పెరిగిపోతున్నాయి. 12 రోజుల క్రితమే పాకిస్థాన్‌లోని రహీమ్ యార్ ఖాన్‌లో ఉన్న హిందూ దేవాలయంపై ఒక మూక దాడి చేసి, అపవిత్రం చేసిన ఉదంతం చోటుచేసుకుంది.

ఇలాంటి దాడులను నిరోధించే విషయంలో పాకిస్థాన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. మైనారిటీ వర్గాలు తమ విశ్వాసాలను ఆచరించే విషయంలో ఇది భయానక వాతావరణాన్ని సృష్టిస్తోంది.

తమ మైనారిటీ వర్గాల రక్షణ, భద్రత అలాగే శ్రేయస్సుకు భరోసానిచ్చేలా చర్యలు చేపట్టాల్సిందిగా పాకిస్థాన్ ప్రభుత్వాన్ని మేము కోరుతున్నాం.

**న్యూఢిల్లీ**

**ఆగస్ట్ 17, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release